

అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ధ్యాన శిక్షణా శిబిరం

మానసిక ప్రశాంతతకు ధ్యానం.. ఔషధం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మానసిక, శారీరక ప్రశాంతతకు ధ్యానం పరమ ఔషధమని, ప్రతి ఒక్కరూ వీలైనప్పుడల్లా ధ్యానం చేయాలని సీనియర్ అభ్యాసకులు ఎ.వి.శేషగిరి రావు అన్నారు. గురువారం నగరంలోని అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామూహిక ధ్యాన శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ రామచంద్ర మిషన్, కన్హా ఆశ్రమ శిక్షణలో భాగంగా హార్ట్‌ఫుల్‌నెస్-మహీంద్రి అశ్విత ధ్యాన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేషగిరి రావు మాట్లాడుతూ, ధ్యాన శిక్షణా తరగతుల్లో పాల్గొనడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో ఎక్కువ మంది పాల్గొనే అశ్విత సీనియర్ సిటిజన్స్ నిరంతరం ప్రచారం చేయడం మంచి పరిణామమన్నారు. కె.అరుణ బృందం సభ్యులతో ధ్యాన శిక్షణా తరగతులను ప్రతి గురువారంతో పాటు సోమవారం సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు ఉంటాయన్నారు. మిగతా రోజుల్లో సాయంత్రం 6.30 గంటలకు ఎటువంటి అంతరాయం లేకుండా ధ్యాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



సీఎమ్‌ఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: జనవరి 6(ఆంధ్రజ్యోతి): మోతీనగర్‌కు చెందిన సుదర్శన్‌బాబుకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 3లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు సుదీర్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.



ఆస్‌బెస్టాస్‌కాలనీలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కూకట్‌పల్లి 121 పార్ట్1 బీజేపీ అధ్యక్షుడు బాలుయాదవ్

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

కూకట్‌పల్లి: జనవరి 6(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని శేర్‌లింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ పార్ట్1 బీజేపీ అధ్యక్షుడు బాలుయాదవ్ అన్నారు. ఆస్‌బెస్టస్‌కాలనీ బస్టాప్ వద్ద ప్రధానిమోదీ చిత్రపటానికి బీజేపీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు ఆరుగ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవపట్టిస్తుందని కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు కేవలం తమ ఉనికిని కాపాడుకోవడాకే బీజేపీ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేర్‌లింగంపల్లి కో-కన్వీనర్ మణిభూషణం, బీజేపీ నాయకులు కేశవులు, పర్వతాలు యాదవ్, భూపాల్‌రెడ్డి శ్రీలత, శ్రీకాంత్‌యాదవ్, సంధ్య, గోవర్ధన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



న్యూ అల్లాపూర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న సబీహ బేగం

అల్లాపూర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్ కాలనీలో కార్పొరేటర్ సబీహ బేగం గురువారం పర్యటించారు. తమ కాలనీలో జేకే పాయింట్ హోటల్ నుంచి ఖుదా మజీద్ చౌరస్తా వరకు ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కొన్ని వీధుల్లో సీసీ రోడ్డు సమస్య కూడా ఉందని కార్పొరేటర్ సబీహ బేగంకు స్థానికులు ఫిర్యాదు చేయగా ఆమె సానుకూలంగా స్పందించారు. జలమండలి గాయత్రీ నగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్ కుమార్, జీహెచ్‌ఎంసీ ఏఈ రంజిత్‌లతో సంప్రదించి కాలనీ వాసుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనారిటీ సెల్ నేత ఎండి. గౌసుద్దీన్, సయ్యద్ హరీష్ పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీఈ శ్యాం కుమార్


సకాలంలో బిల్లులు చెల్లించండి: డీఈ

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సకాలంలో బిల్లులు చెల్లించండి.. నిరంతర విద్యుత్ సరఫరా పొందండని టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డీఈ శ్యాంకుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం కేపీహెచ్‌బీలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను ఆయన ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు సంబంధించిన ఎనిమిది ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. త్వరితగతిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు మాణిక్యాలు, కమలాకర్‌రెడ్డి, ఏఈలు విజయప్రకాష్, భీమాలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో సూరారం- బహదూర్‌పల్లి మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు

- సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్ సీపీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సూరారంలోని బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి బోనాల జాతర నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ఈనెల 8 నుంచి ప్రారంభమయ్యే జాతరకు 9, 10 తేదీల్లో భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూరారం-బహదూర్‌పల్లి మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నారని, ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ అమ్మవార్ల జాతరకు రాజకీయ ప్రముఖులతో పాటు, వీఐపీలు పెద్దసంఖ్యలో హాజరుకానున్నారు. పెద్దమొత్తంలో జాతరకు విచ్చేయనున్న వారికోసం సకల సౌకర్యాలను దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేశారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా ముందస్తుగా శాంతి భద్రతల విభాగం పోలీసులు సైతం ప్రత్యేకంగా బందోబస్తు చేపట్టనున్నారని పోలీసులు తెలిపారు. అదేవిధంగా బాలానగర్ వైపు నుంచి గండిమైసమ్మకు వచ్చే భారీ వాహనాలను జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా మీదుగా దూలపల్లి రోడ్డు, బహదూర్‌పల్లి క్రాస్ రోడ్డు మీదుగా గండిమైసమ్మ రూట్‌కు మళ్లించనున్నారు. అదే సమయంలో గండి మైసమ్మ క్రాస్ రోడ్డు వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను బహదూర్‌పల్లి జంక్షన్ - దూలపల్లి విలేజ్ నుంచి జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా మీదుగా బాలానగర్ కు వెళ్లేలా మళ్లింపు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ మళ్లింపును పరిగణలోకి తీసుకొని ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.



ఆస్‌బెస్టాస్ కాలనీలో ప్రధాన రోడ్లపైనే పార్కింగ్ చేసిన కార్లు, ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు

ఇబ్బందులు పడుతున్నాం..



ఆస్‌బెస్టస్ కాలనీ కమాన్ సమీపంలో ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్‌తో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే రోడ్లు ఇరుకుగా ఉన్నాయి. దానికి తోడు అక్రమ పార్కింగ్ చేస్తుండటంతో కాలనీలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయి. అధికారులు అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. **- నరేశ్, ఆస్‌బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు**

అడ్డగోలు పార్కింగ్..!

- ఆస్‌బెస్టాస్ కాలనీ రోడ్లపైనే నిలుపుతున్న వాహనాలు
- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు
- ఏడాది పొడవునా ఇలాగే ఉంటున్నా.. చోద్యం చూస్తున్న అధికారులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): అక్కడ రాత్రీ పగలు అన్న తేడా లేదు.. కాలనీ రోడ్లపైన ఎక్కడ చూసినా పార్కింగ్ చేసిన వాహనాలే దర్శనమిస్తాయి. ఒకటి కాదు, రెండు కాదు.. వందలాది వాహనాలు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ చూసినా అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలే కనిపిస్తాయి. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. నగరంలోని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టస్ కాలనీలో. ఈ అక్రమ పార్కింగ్‌లతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆస్‌బెస్టాస్ కాలనీ కమాన్ వద్ద..

ఆస్‌బెస్టస్ కాలనీ కమాన్ నుంచి సాయిసుధ స్వీట్స్ దుకాణం వరకు, బస్తీ దవాఖానా భవనం చుట్టు, బిర్ల కల్యాణమండపం వద్ద, పార్కు సమీపంలో, అంతేకాకుండా ప్రధాన రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలోనే ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే తప్ప సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడంలేదని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం నరకమే

పండుగలు వచ్చాయనో.. పార్టీ కార్యక్రమాల సమయంలోనో ఇక్కడ రోడ్లపైన వాహనాలు పార్కింగ్ చేయడం లేదు. ఇక్కడ 365 రోజులు ఇదే పరిస్థితి. కారు, జేసీబీ, ట్రాక్టర్, టాటాఏస్, ట్రాలీఆటోలు ఇలా వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండడంతో రోజురోజుకు ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఇదే కాలనీకి చెందిన ప్రజలు నిత్యం పనిమీద ఎక్కడికైనా వెళ్లాలంటే కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. మహిళలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఆక్రమణల తొలగింపు



కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఆక్రమణలను ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో జానయ్య ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారంతో 1వ రోడ్డు నుంచి నాలుగో రోడ్డు వరకు గురువారం తొలగించారు. టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్లు లేకుండా చేయడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు సంతోషం వ్యక్తం చేశారు. **- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)**

కోట మల్లేష్‌కు ఎస్సైగా పదోన్నతి



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్‌ఐగా ఉన్న కోట మల్లేష్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఖుదావంద్‌పూర్ గ్రామానికి చెందిన మల్లేష్ 1989లో కానిస్టేబుల్‌గా జాయిన్ అయ్యారు. కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తుండగా ఎస్సైగా పదోన్నతి కల్పించి అక్కడే పోస్టింగ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సోమవారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నారు.

పటిష్ట భద్రతకు ప్రైవేట్ సంస్థలు సహకరించాలి

మాదాపూర్ డీసీపీ జి.వినీత్



భద్రతా చర్యలపై ప్రైవేట్ వ్యాపార సంస్థల నిర్వాహకులతో సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ జోన్ డీసీపీ వినీత్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టేందుకు ప్రైవేట్ సంస్థలు తమతో కలిసి పని చేయాలని మాదాపూర్ డీసీపీ జి.వినీత్ అన్నారు. గురవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యాపార సంస్థలైన పబ్స్, బార్స్, రెస్టారెంట్లు, హోటల్స్, లాడ్జిల నిర్వాహకులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రజల భద్రతా నేపథ్యంలో వ్యాపార సంస్థలు భద్రతా చర్యలకు పెద్దపీట వేయాలని, ఈవిషయంలో సైబరాబాద్ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు ఎంతో కీలకమని, చట్టపరంగా నిబంధనలను పాటిస్తూ ఆయా ప్రైవేట్ సంస్థల వద్ద భద్రత సమర్థవంతంగా ఉండేలా చూడాలని ప్రైవేట్ సంస్థల నిర్వాహకులకు సూచించారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు గుర్తింపు పొందినవై ఉండాలని, వారికి సంబంధించిన అనుమతి వివరాలను తెలుసుకొన్న తర్వాతే సెక్యూరిటీ గార్డులను విధుల్లో పెట్టుకోవాలన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ తరఫున ఉండే భద్రతా సిబ్బంది ధరించే దుస్తులు నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకోవాలన్నారు. ఫొటోతో కూడిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని వివిధ ప్రాంతాల్లో ఉండే సెక్యూరిటీ సిబ్బందితో తరచూ తనిఖీలు చేస్తూ భద్రత విషయంపై కచ్చితంగా వ్యవహరించేలా వారికి శిక్షణనివ్వాలని డీసీపీ వివరించారు. ప్రైవేట్ వ్యాపార సంస్థలను ప్రభుత్వం అనుమతించిన సమయాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. అక్కడికి వస్తున్న వారికి భద్రత కల్పించడంతో పాటు అనుమానస్పదంగా ఏది కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు, ఈవెంట్ మేనేజర్లు శాంతిభద్రతల కోసం పనిచేస్తున్న పోలీసులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ జయరాం, ఏసీపీ సీహెచ్. శ్రీకాంత్, మాదాపూర్ జోన్ శాంతి భద్రత విభాగం ఇన్‌స్పెక్టర్లు, వివిధ వ్యాపార సంస్థల నిర్వాహకులు, సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు, ఈవెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా

- మట్టిని నింపుతున్న టిప్పర్లను సీజ్ చేసిన అధికారులు



పోలీసులు సీజ్‌చేసిన టిప్పర్లు

జీడిమెట్ల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం ప్రాంతంలో భూ కబ్జాదారులు మళ్లీ బరితెగిస్తున్నారు. కొంత కాలం స్తబ్దుగా ఉన్నా స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతో సర్వే నంబర్ 307లో భూ కబ్జాలకు తెరలేపారు. గురువారం రాత్రి ప్రభుత్వ భూమిలో టిప్పర్లతో మట్టి నింపుతుండగా స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మట్టి నింపుతున్న ఏడు టిప్పర్లను గుర్తించారు. జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఏడు టిప్పర్లను సీజ్ చేసి, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. సూపర్‌వైజర్ ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో మట్టిని నింపుతున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నిజాంపేట్, 6 ఫిబ్రవరి(ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి మండల పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రభుత్వ భూమి సర్వే నంబరు 295లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ల అనుచరులు కొందరు ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని ఆసరాగా చేసుకొని విక్రయాలకు పాల్పడుతున్నారు. ఈ వారంలోనే రెండు ప్రదేశాల్లో తహసీల్దార్ పూల్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్‌ఐలు నరేందర్‌రెడ్డి రెవెన్యూ సిబ్బందితో గురువారం రెండు గదులు, మూడు బేసిమెంట్లను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. కబ్జాలను ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి, భూ కబ్జా కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఏఐ ఆవిష్కరణలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

- కార్యోన్ బయో వ్యవస్థాపకుడు తిరునగరి శ్రీనివాస్



డాక్టర్ తిరునగరి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న హెచ్‌సీయూ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోఇన్ఫర్మాటిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని కార్యోన్ బయో (కాలిఫోర్నియా) వ్యవస్థాపకుడు తిరునగరి శ్రీనివాస్ అన్నారు. హెల్త్‌కేర్ రంగంలో ఏఐ, బయో ఇన్ఫర్మాటిక్స్ గేమ్‌చేంజర్ అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఔషధాల కచ్చితత్వం, రోగ నిర్ధారణ, చికిత్స వ్యూహాలను ఏఐ ఆధారిత ఆవిష్కరణలు రూపొందిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే, వ్యాధులను ముందుగానే గుర్తించడం, వ్యక్తిగత ఆరోగ్య సమస్యలకు సరైన పరిష్కారాలను చూపడంలో అవి కీలకంగా మారాయని చెప్పారు. బయో ఇన్ఫర్మాటిక్స్ ఆధారిత హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌లో భారతదేశం గ్లోబల్ లీడర్‌గా నిలవాలంటే.. కోడింగ్, ఏఐ, డేటా సైన్స్‌లో నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని విద్యార్థులకు, పరిశోధకులకు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కచ్చితమైన ఔషధం, ఔషధ ఆవిష్కరణ, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఆధారిత ఆవిష్కరణలను మరింత మెరుగుపరచాలని సూచించారు. మల్టీ ఓమిక్స్ డేటా, డీప్ లెర్నింగ్, అధునాతన ఇమేజింగ్ టెక్నిక్‌లను ఏకీకృతం చేయడం ద్వారా, కార్యోన్ బయో సంస్థ బయో మార్కర్ డిస్కవరీలో ముందంజలో ఉందని, ఇది కాలేయ వ్యాధి నిర్వహణకు మార్గం సుగమం చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటేషనల్ అండ్ సిస్టమ్స్ బయాలజీ, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ తదితర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్లు నరికారు..వదిలేశారు..!



ఐడీపీఎల్ సమీపంలో నేల కొరిగిన చెట్లు

బాలానగర్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ఒకరు మొక్కలు నాటండి అని చెబుతారు. మరికొందరు పచ్చని చెట్లను నరకకుండా పర్యావరణాన్ని కాపాడుకుందామంటారు. అందరూ మొక్కలు, చెట్ల గురించి ఎంత హిత బోధ చేస్తున్నా.. విద్యుత్ అధికారులు మాత్రం వారు చేసేది చేస్తూనే ఉన్నారు. వచ్చేది వేసవి కాలం, ఆ తరువాత వర్షా కాలం కావడంతో ఈదురు గాలుల కారణంగా చెట్ల కొమ్మలు కరెంటు తీగలకు తగులుతాయనే సాకుతో పచ్చగా ఏపుగా పెరిగిన చెట్లపై గొడ్డలి వేటు వేస్తున్నారు. బాలానగర్ ప్రధాన రహదారి వై.జంక్షన్ నుంచి బాలానగర్ వెళ్లే దారి ఐడీపీఎల్, నైపర్ సంస్థ సమీపంలో పెరిగిన పచ్చని చెట్లను విద్యుత్ అధికారులు సిబ్బందితో నరికించి వేశారు. నేల కొరిగిన చెట్లను చూసి పర్యావరణ ప్రేమికులు విద్యుత్ అధికారులపై మండి పడితున్నారు. కొమ్మలు నరికితే సరిపాయె.. దానిసగం చెట్టును ఎందుకు నరుకుతున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. నరికిన చెట్లను, కొమ్మలను ఎప్పటికప్పుడు తీసేస్తూ దూర ప్రాంతాలకు తరలించాల్సింది పోయి వాటిని అలాగే వదిలేస్తున్నారు. ఈ నిర్లక్ష్యాన్ని వీడి నరికిన చెట్లను వేరే ప్రాంతాలకు తరలించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

నేడు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

బాలానగర్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బాలానగర్ మండల పరిధిలోని ఆడపడుచులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం బాలానగర్ మండల కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లబ్ధిదారులకు అందజేస్తారని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారంనుంచి ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ కోశాధికారి చిట్టా భాస్కర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, పరివార దేవతామూర్తుల ప్రతిష్ఠ విగ్రహాల ఊరేగింపు, 8, 9 తేదీల్లో ఉదయం, సాయంత్రం హోమాలు, 10న విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ, ఆర్యవైశ్య కూకట్‌పల్లి బస్తీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిష్ఠాపన మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

సైదాబాద్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై ఓ యువకుడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహ్మద్ దిల్షాద్(21) సోదరుడితో కలిసి చంపాపేట రెడ్డికాలనీలో నివాసముంటున్నారు. దిల్షాద్ హస్తినాపురంలోని వాణి బోటిక్‌లో, అన్న మహ్మద్ సాదట్ సైదాబాద్ సరస్వతీ నగర్‌లో టైలరింగ్ చేసేవారు. దిల్షాద్ కొంతకాలంగా గ్రామానికి చెందిన ఓ యువతిపై ప్రేమలో పడ్డాడు. ఈ మధ్య ఫోన్‌లో ఇద్దరు గొడవ పడుతుండటం, ఏడ్వడం గమనించిన అన్న అతడిని సముదాయించాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి దిల్షాద్ ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్, గంజాయిని అరికట్టాలి

- ఎస్‌టీఎఫ్ టీమ్‌ల పనితీరుపై కమలాసన్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్, గంజాయి అరికట్టడంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. జనవరిలో ఎస్‌టీఎఫ్ (స్టేట్ టాస్క్‌ఫోర్స్) బృందాల పనితీరుపై ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా జనవరిలో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్రగ్స్‌పై కలిపి 40 కేసులు నమోదు చేయడం అభినందనీయమని అన్నారు. నాలుగు ఎస్‌టీఎఫ్ టీమ్‌లు కలిసి ఎన్‌డీపీఎస్, ఎన్‌డీపీఎల్, గుడుంబా, అనాథరైజ్డ్ లిక్కర్, తాడి అడల్ట్రేషన్‌లో నమోదు చేసిన 53 కేసుల వివరాలను ఆయన పరిశీలించారు. నాటుసారా కేంద్రాలపై దాడులు, రైళ్లలో గోవా, ఢిల్లీ ప్రాం తాల నుంచి వస్తున్న మద్యాన్ని ప్రత్యేక ఫోకస్ పెట్టడం హర్షనీయమన్నారు. ఫిబ్రవరిలో గంజాయి, డ్రగ్స్‌ను పట్టుకోవడానికి ప్రత్యేక దృష్టిపెట్టి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సమావేశంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, అడిషనల్ ఎస్పీ భాస్కర్ ఎస్‌టిఎఫ్ టీమ్ లీడర్స్ అంజి రెడ్డి, ప్రదీప్‌రావు, తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.


దరఖాస్తులు ఇచ్చేందుకు సుభాష్‌నగర్‌లో బారులు తీరిన ప్రజలు

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ

- రేషన్ కార్డుల దరఖాస్తులతో వచ్చిన వారిని తిరిగి పంపుతున్న సిబ్బంది


రేషన్‌కార్డుల కోసం వచ్చిన వారిని తిరిగి పంపుతున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో 3వ తేదీ నుంచి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వేలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ జాబితాలో తమ పేరు రాకపోవడంతో మరలా దరఖాస్తు చేసుకుంటే వస్తుందనే ఉద్దేశంతో రెండోసారి దరఖాస్తు చేసుకునేందుకు వస్తున్నారు. అధికారులు గతంలో చేసిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో మళ్లీ ఎంట్రీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డుల కోసం కూడా ప్రజలు తరలివస్తున్నారు. అయితే కేవలం ఇందిరమ్మ ఇళ్ల కోసం మాత్రమే దరఖాస్తులు తీసుకుంటున్నామని, రేషన్ కార్డుల కోసం వచ్చినవారిని వెనక్కి తిరిగి పంపుతున్నారు.

జాతరకు ఘన ఏర్పాట్లు

- 8 నుంచి 12 వరకు కట్టమైసమ్మ, రేణుకాఎల్లమ్మ జాతర
- భారీగా పాల్గొననున్న భక్తులు


కట్టమైసమ్మ అమ్మవారు, కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ అమ్మవార్ల దేవాలయాలు



షాపూర్‌నగర్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం, సూరారం గ్రామవాసుల ఇలవేల్పు కట్టమైసమ్మ, రేణుకాఎల్లమ్మ అమ్మవార్ల బోనాల జాతర ఈ నెల 9న అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం అమ్మవారి జాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేయనున్నట్టు పేర్కొన్నారు. 8 నుంచి 12వరకు జాతరను నిర్వహించనున్నామని, ఆదివారం అమ్మవారి ప్రధాన జాతర జరుగుతుందన్నారు. జాతరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచే కాక జంటనగరాలతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకొనేందుకు తరలివస్తారని తెలిపారు. జాతరలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు తెలిపారు. భక్తులకు మౌలిక వసతులు కల్పించామని, పోలీసులు రక్షణగా ముందస్తు చర్యలు తీసుకొంటున్నారన్నారు.

ఆలయ చరిత్ర

35 సంవత్సరాల క్రితం సూరారం గ్రామానికి చెందిన కూలీలు కట్టమైసమ్మ చెరువుకట్టపై పనిచేస్తుండగా అమ్మవారి చిన్న ప్రతిమ తారసిల్లిందని, వారు ఆ ప్రతిమను కట్టపై ప్రతిష్ఠించి పూజలు చేశారు. అయితే చెరువుకి వరద రావడంతో అమ్మవారి ప్రతిమ పక్కకు జరిగితే, పక్కనే ఉన్న మద్దిచెట్టుకి దగ్గరలో ప్రతిష్ఠించారు. బాలానగర్, నర్సాపూర్ ప్రధాన రహదారిలో ఉండడంతో కొత్త వాహనాలు కొనుగోలు చేసిన వారు, మొక్కుకున్న భక్తులు పూజలు చేస్తారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమికి చెందిన ట్రక్కు అమ్మవారి గుడివద్దకు రాగానే ప్రమాదానికి గురికావడంతో ట్రక్కులోని అందరూ సురక్షితంగా బయటపడ్డారని అప్పటినుంచి అకాడవారు అమ్మవారి గుడి అభివృద్ధికి తోడ్పడడమే కాక పూజలు నిర్వహిస్తున్నారు.

జాతరలో పూజా కార్యక్రమాలు

సూరారం గ్రామంలోని బాలానగర్, నర్సాపూర్ ప్రధాన రహదారిలో కొలువై ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి బోనాల జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వారు ఇప్పటికే పూర్తిచేశారు. జాతర తొలి రోజు 8వ తేదీ ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు; ఉదయం 8కి పుణ్యవచనం, గణపతి పూజ, అంకురార్పణ, దీక్షాధారణ, అగ్నిప్రతిష్ఠ, నవర్ణ జపహోమం; మధ్యాహ్నం 12గంటలకు కల్యాణ తలంబ్రాలు, ఒడిబియ్యం, సాయంత్రం 5కి సూరారం గ్రామంలో గల శ్రీరామాలయం గుడి నుంచి అమ్మవార్ల ఊరేగింపు నిర్వహిస్తారు. 9 ఆదివారం ప్రధాన జాతరలో ఉదయం 5గంటలకు అమ్మవారి అలంకరణములు, శ్రీచక్రర్చాన, కుంకుమార్చనలు, ఒడిబియ్యాలు, మంగళహారతి బోనాలు, మొక్కుబడులు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. 10 సోమవారం రోజున రంగం, భవిష్యవాణి, భూతబలి, వేదమంత్రాలతో ఆశీర్వచనము, సాయంత్రం 5గంటలకు సూరారం గ్రామం నుంచి పోతరాజుల విన్యాసాలతో ఫలహారం బండి ఊరేగింపు జరుగుతుందని పేర్కొన్నారు. చివరిరోజు 12న మధ్యాహ్నం 12గంటలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధే లక్ష్యంగా



కట్టమైసమ్మ అమ్మవారి జాతర సుమారుగా 35 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నాం. నాటి నుంచి నేటివరకు ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం. అమ్మవారి కమిటీలు మారినా అందరూ అమ్మవారి ఆలయ అభివృద్ధి కృషిచేస్తున్నాం. ప్రతి యేట జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం.

- శ్రీనివాస్‌రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు

కోర్కెలు తీర్చే తల్లి



అమ్మవారిని మొక్కుకుంటే కోర్కెలు తీరుతాయి. ప్రతి సంవత్సరం అమ్మవారి జాతరకు వెళుతుంటాను. అమ్మవారంటే మాకు నమ్మకం ఉంది. జాతర సమయంలోనే కాక ప్రతివారం గుడికి వెళ్ళి పూజలు చేస్తాం. మహిమగల తల్లి కట్టమైసమ్మ అమ్మవారిని ఎంతోమంది భక్తులు కొలుస్తారు.

- కుమ్మరి వెంకటేష్, శివాలయనగర్

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం


బాధితులకు చెక్కులు అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ ఆర్థికసాయం పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గురువారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కట్యామ్ శ్రీనివాస్‌కు రూ.60వేలు, కేతావత్ మంగమ్మకు రూ.22,500ల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం కూన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీల నుంచి వచ్చిన సంక్షేమ సంఘాల నాయకుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఏజేమ్స్, అమర్‌బాబు, ధరణి, మధుయాదవ్, భరత్, మోతే శ్రీను, సంజీవ్, టైగర్ రాములు, పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నివాసంలో గురువారం సూరారం కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ జాతరకు, అలాగే నిజాంపేట్ గ్రామంలోని శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి 124వ వార్షికోత్సవ జాతరకు రావాలని దేవాలయాల కమిటీల సభ్యులు ఆయనను ఆహ్వానించారు. అనంతరం దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సూరారంలో నిర్వహించే భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వారాల వినోద్, నేమూరి రమేష్, జేమ్స్, అమర్‌బాబు, బండి శ్రీనివాస్‌గౌడ్, పులి సందీప్, ఆయుష్ దీక్షిత్, సిద్దయ్య, సత్తిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఏసురత్నం, మల్లేష్‌యాదవ్, వారాల మహేష్‌లు పాల్గొన్నారు.



మర్యాద పూర్వక కలయిక

గవర్నర్ బండారు దత్తాత్రేయను హరియాణ రాజ్‌భవన్‌లో ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, మజ్దూర్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డి, సురేందర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

పార్టీ శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేస్తా


హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

దుండిగల్, 6 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): ప్రజాసేవకు పదవి అనేది మరింత మార్గదర్శకంగా ఉంటుందని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. విప్‌గా నియమితులైన సందర్భంగా మాజీమంత్రి తన్నీర్ హరీష్‌రావును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు.


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో రూ.64లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను కాలనీవాసులతో కలసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, స్థానికుల ఫిర్యాదుల మేరకు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సురేష్‌బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


ఆటల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలను అందజేస్తున్న భరత్‌సింహారెడ్డి

చిన్నారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి

పేట్‌బషీరాబాద్, 6 ఫిబ్రవరి(ఆంధ్రజ్యోతి) : చిన్నారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి అన్నారు. వసంత పంచమిని పురస్కరించుకుని జీడిమెట్ల డివిజన్‌లోని గాయత్రి నగర్‌లో చిన్నారులకు కాలనీవాసులు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుమీర్‌సింగ్ లక్ష్మణ్, మాధవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోవిందరెడ్డి, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



విరిగిపోయిన పరికరాలను తొలగించిన సిబ్బంది

నిజాంపేట్, 6 ఫిబ్రవరి(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో నిరుపయోగంగా పార్కు, గోల్డెన్ హిల్స్ పార్కులో విరిగిపోయిన పరికరాలు, కూలిపోయిన షెడ్డు అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ఈ నెల 5న ప్రచురితమైన కథనానికి కార్పొరేషన్ అధికారులు స్పందించారు. కమిషనర్ సాబేర్ అలీ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పార్కుకు రక్షణ చర్యలు చేపట్టి, పార్కులో విరిగిపోయిన పరికరాలను తొలగించే పని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కులో ఉన్న విరిగిపోయిన పరికరాలను తొలగించడంతో పాటు, త్వరలో నూతన పరికరాలను ఏర్పాటు చేసి, పార్కును వినియోగంలోకి తీసుకువస్తామని అన్నారు.


రాజీవ్‌గాంధీనగర్‌లో అధికారుల కూల్చివేతల్లో నేలమట్టమైన గది

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నిజాంపేట్, 6 ఫిబ్రవరి(ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి మండల పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రభుత్వ భూమి సర్వే నంబరు 295లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ల అనుచరులు కొందరు ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని ఆసరాగా చేసుకొని విక్రయాలకు పాల్పడుతున్నారు. ఈ వారంలోనే రెండు ప్రదేశాల్లో తహసీల్దార్ పూల్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్ఐలు నరేందర్‌రెడ్డి రెవెన్యూ సిబ్బందితో గురువారం రెండు గదులు, మూడు బేసిమెంట్లను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. కబ్జాలను ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి, భూ కబ్జా కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.


పిల్లలకు ఆట వస్తువులను అందజేస్తున్న సతీష్

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

పేట్‌బషీరాబాద్, 6 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి) : పిల్లలను చదువుతోపాటు ఆటలు ఆడుకునేందుకు ప్రోత్సహించాలని సంకల్ప ఫౌండేషన్, సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ అన్నారు. కొంపల్లి పురపాలకసంఘం పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంకల్ప ఫౌండేషన్, సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే పాఠశాలకు గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా

- మట్టిని నింపుతున్న టిప్పర్లను సీజ్ చేసిన అధికారులు


పోలీసులు సీజ్‌చేసిన టిప్పర్లు

జీడిమెట్ల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం ప్రాంతంలో భూ కబ్జాదారులు మళ్లీ బరితెగిస్తున్నారు. కొంత కాలం స్తబ్దుగా ఉన్నా స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతో సర్వే నంబర్ 307లో భూ కబ్జాలకు తెరలేపారు. గురువారం రాత్రి ప్రభుత్వ భూమిలో టిప్పర్లతో మట్టి నింపుతుండగా స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మట్టి నింపుతున్న ఏడు టిప్పర్లను గుర్తించారు. జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఏడు టిప్పర్లను సీజ్ చేసి, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. సూపర్‌వైజర్ ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో మట్టిని నింపుతున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

'యూపీఎస్సీ కంబైండ్' పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి


సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లు, స్థానిక అధికారులతో సమావేశమైన వెంకటాచారి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ కంబైండ్ ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణపై గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లు, స్థానిక అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ జిల్లాలోని మూడు పరీక్ష కేంద్రాల్లో 803 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈనెల 9న ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలుంటాయన్నారు. పరీక్ష నిర్వహణ కోసం లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లను నియమించామని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్లు, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ లాంటివి తీసుకురావద్దని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

ఏఐ ఆవిష్కరణలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

- కార్యోస్ బయో వ్యవస్థాపకుడు తిరునగరి శ్రీనివాస్


డాక్టర్ తిరునగరి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న హెచ్‌సీయూ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బయోఇన్ఫర్మాటిక్స్ కీలకపాత్ర పోషిస్తున్నాయని కార్యోస్ బయో (కాలిఫోర్నియా)వ్యవస్థాపకుడు తిరునగరి శ్రీనివాస్ అన్నారు. హెల్త్‌కేర్ రంగంలో ఏఐ, బయో ఇన్ఫర్మాటిక్స్ గేమ్‌చేంజర్ అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఔషధాల కచ్చితత్వం, రోగనిర్ధారణ, చికిత్స వ్యూహాలను ఏఐ ఆధారిత ఆవిష్కరణలు రూపొందిస్తున్నాయని పేర్కొన్నారు. వ్యాధులను ముందుగానే గుర్తించడం, వ్యక్తిగత ఆరోగ్య సమస్యలకు సరైన పరిష్కారాలను చూపడంలో అవి కీలకంగా మారాయని చెప్పారు. బయో ఇన్ఫర్మాటిక్స్ ఆధారిత హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌లో భారతదేశం గ్లోబల్ లీడర్‌గా నిలవాలంటే.. కోడింగ్, ఏఐ, డేటా సైన్స్‌లో నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని విద్యార్థులకు, పరిశోధకులకు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కచ్చితమైన ఔషధం, ఔషధ ఆవిష్కరణ, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఆధారిత ఆవిష్కరణలను మెరుగుపరచాలని సూచించారు. మల్టీ ఓమిక్స్ డేటా, డీప్ లెర్నింగ్, అధునాతన ఇమేజింగ్ టెక్నిక్‌లను ఏకీకృతం చేయడం ద్వారా, కార్యోస్ బయో సంస్థ బయో మార్కర్ డిస్కవరీలో ముందంజలో ఉందని, ఇది కాలేయ వ్యాధి నిర్వహణకు మార్గం సుగమం చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటేషనల్ అండ్ సిస్టమ్స్ బయాలజీ, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీల వాసులు

దుండిగల్, 6 ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలు సంక్షేమ సంఘం సభ్యులు గురువారం మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను కలిసి తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ల సహాయ సహకారాలతో సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

మరో కార్యక్రమంలో

ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన పలు కాలనీల ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం కలిసి తమ కాలనీల్లో డ్రైనేజీ, రోడ్డు ప్యాచ్‌వర్క్ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలను అందజేశారు. ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కుత్బుల్లాపూర్‌లో తాగునీరు రోడ్డుపాలు..

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : వేసవి సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దడిని నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సింది ఉంది. కానీ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో గ్యాలన్ల కొద్ది తాగునీరు రోడ్డు పాలవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీరు మ్యాన్‌హోల్స్ నుంచి లీకవుతోంది. బాల్‌రెడ్డినగర్‌లోని సురేందర్‌రెడ్డి గార్డెన్స్ వెనుక తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయి నీరంతా వృథాగా పోతోంది. అదేవిధంగా సురేందర్‌రెడ్డినగర్ నుంచి వెంకటేశ్వరనగర్ మూలమలుపులోనూ మ్యాన్‌హోల్ నుంచి నీరు లీకవుతుంది. అధికారులు లీకేజీలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.


సురేందర్‌రెడ్డి గార్డెన్స్ వెనుక లీకవుతున్న తాగునీరు


సుదర్శన్‌రెడ్డినగర్‌లో రోడ్డుపై పారుతున్న తాగునీరు



ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినందుకు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి -హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

నేడు శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతికి విశేష పూజలు

చందానగర్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు జరుగనున్నాయని ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి. రమణమూర్తి గురువారం తెలిపారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాభిషేకం, తీర్థప్రసాదాలు తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

రంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవాలు

రాయదుర్గం, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని రంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవాలు మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. పరిసర కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.



స్వామివారి పల్లకీ సేవలో భక్తులు

9,10 తేదీల్లో సూరారం- బహదూర్‌పల్లి మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు

- సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్ సీపీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సూరారంలోని బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి బోనాల జాతర నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ఈనెల 8 నుంచి ప్రారంభమయ్యే జాతరకు 9, 10 తేదీల్లో భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూరారం-బహదూర్‌పల్లి మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నారని, ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ అమ్మవార్ల జాతరకు రాజకీయ ప్రముఖులతో పాటు, వీఐపీలు పెద్దసంఖ్యలో హాజరుకానున్నారు. పెద్దమొత్తంలో జాతరకు విచ్చేయనున్న వారికోసం సకల సౌకర్యాలను దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేశారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా ముందస్తుగా శాంతి భద్రతల విభాగం పోలీసులు సైతం ప్రత్యేకంగా బందోబస్తు చేపట్టనున్నారని పోలీసులు తెలిపారు. అదేవిధంగా బాలానగర్ వైపు నుంచి గండిమైసమ్మకు వచ్చే భారీ వాహనాలను జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా మీదుగా దూలపల్లి రోడ్డు, బహదూర్‌పల్లి క్రాస్ రోడ్డు మీదుగా గండిమైసమ్మ రూట్‌కు మళ్లించనున్నారు. అదేసమయంలో గండి మైసమ్మ క్రాస్‌రోడ్డు వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను బహదూర్‌పల్లి జంక్షన్ - దూలపల్లివిలేజ్ నుంచి జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా మీదుగా బాలానగర్ కు వెళ్లేలా మళ్లింపు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ మళ్లింపును పరిగణలోకి తీసుకొని ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.



అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ధ్యాన శిక్షణా శిబిరం

మానసిక ప్రశాంతతకు ధ్యానం.. ఔషధం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మానసిక, శారీరక ప్రశాంతతకు ధ్యానం పరమ ఔషధమని, ప్రతి ఒక్కరు వీలైనప్పుడల్లా ధ్యానం చేయాలని సీనియర్ అభ్యాసకులు ఎ.వి.శేషగిరి రావు అన్నారు. గురువారం నగరంలోని అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామూహిక ధ్యాన శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ రామచంద్ర మిషన్, కన్హా ఆశ్రమ శిక్షణలో భాగంగా హార్ట్‌ఫుల్‌నెస్-మహీంద్రి అశ్విత ధ్యాన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేషగిరి రావు మాట్లాడుతూ, ధ్యాన శిక్షణా తరగతుల్లో పాల్గొనడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో ఎక్కువ మంది పాల్గొనే అశ్విత సీనియర్ సిటిజన్స్ నిరంతరం ప్రచారం చేయడం మంచి పరిణామమన్నారు. కె.అరుణ బృందం సభ్యులతో ధ్యాన శిక్షణా తరగతులను ప్రతి గురువారంతో పాటు సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఉంటాయన్నారు. మిగతా రోజుల్లో సాయంత్రం 6.30 గంటలకు అంతరాయం లేకుండా ధ్యాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.



భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ నిర్మించిన షిరిడీ సాయిబాబా ఆలయం వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్‌ను పట్టుకున్న స్థానికులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి పోలీసుస్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన యువకుడిని గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. గురువారం రాత్రి జేవీ కాలనీలో చైన్ స్నాచింగ్ జరిగినట్లు డయల్ 100కు ఫిర్యాదు రాగా.. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే స్థానికులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన రితీక్ అనే యువకుడిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.



ఆస్‌బెస్టాస్ కాలనీలో ప్రధాన రోడ్లపైనే పార్కింగ్ చేసిన కార్లు, ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు

ఇబ్బందులు పడుతున్నాం..



ఆస్‌బెస్టస్ కాలనీ కమాన్ సమీపంలో ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్‌తో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే రోడ్లు ఇరుకుగా ఉన్నాయి. దానికి తోడు అక్రమ పార్కింగ్ చేస్తుండటంతో కాలనీలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయి. అధికారులు అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. **- నరేశ్, ఆస్‌బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు**

అడ్డగోలు పార్కింగ్..!

- ఆస్‌బెస్టాస్ కాలనీ రోడ్లపైనే నిలుపుతున్న వాహనాలు
- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు
- ఏడాది పొడవునా ఇలాగే ఉంటున్నా.. చోద్యం చూస్తున్న అధికారులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): అక్కడ రాత్రీ పగలు అన్న తేడా లేదు.. కాలనీ రోడ్లపైన ఎక్కడ చూసినా పార్కింగ్ చేసిన వాహనాలే దర్శనమిస్తాయి. ఒకటి కాదు, రెండు కాదు.. వందలాది వాహనాలు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ చూసినా అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలే కనిపిస్తాయి. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. నగరంలోని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టస్ కాలనీలో. ఈ అక్రమ పార్కింగ్‌లతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆస్‌బెస్టాస్ కాలనీ కమాన్ వద్ద..

ఆస్‌బెస్టస్ కాలనీ కమాన్ నుంచి సాయిసుధ స్వీట్స్ దుకాణం వరకు, బస్తీ దవాఖానా భవనం చుట్టు, బిర్ల కల్యాణమండపం వద్ద, పార్కు సమీపంలో, అంతేకాకుండా ప్రధాన రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలోనే ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే తప్ప సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడంలేదని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం నరకమే

పండుగలు వచ్చాయనో.. పార్టీ కార్యక్రమాల సమయంలోనో ఇక్కడ రోడ్లపైన వాహనాలు పార్కింగ్ చేయడం లేదు. ఇక్కడ 365 రోజులు ఇదే పరిస్థితి. కారు, జేసీబీ, ట్రాక్టర్, టాటాఏస్, ట్రాలీఆటోలు ఇలా వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండడంతో రోజురోజుకు ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఇదే కాలనీకి చెందిన ప్రజలు నిత్యం పనిమీద ఎక్కడికైనా వెళ్లాలంటే కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. మహిళలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : మంత్రి శ్రీధర్‌బాబు

నార్సింగ్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గండిపేట మండలం, బండ్లగూడ మున్సిపాలిటీ నూతన భవనాన్ని, గండిపేట మండలంలో నాలుగు ఓవర్‌హెడ్ రిజర్వాయర్లను రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటోందని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల విమర్శలను స్థానిక ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ ఖండించాలని ఆయన ఎమ్మెల్యేలకు సూచించారు. అనంతరం గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. కిస్మత్‌పూర్‌లో సుమారు రూ. 12.55 కోట్లతో మున్సిపల్ భవనాన్ని పూర్తి చేశామన్నారు. హిమాయత్‌సాగర్ వద్ద వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ ను రూ.22 కోట్లతో మూడు మంచినీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కలెక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్‌లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ప్రసాద్ కుమార్ తదితరులు

ఏఐ ఆవిష్కరణలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

- కార్యోన్ బయో వ్యవస్థాపకుడు తిరునగరి శ్రీనివాస్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బయోఇన్ఫర్మాటిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని కార్యోన్ బయో (కాలిఫోర్నియా) వ్యవస్థాపకుడు తిరునగరి శ్రీనివాస్ అన్నారు. 'హెల్త్‌కేర్ రంగంలో ఏఐ, బయో ఇన్ఫర్మాటిక్స్ గేమ్‌చేంజర్' అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఔషధాల కచ్చితత్వం, రోగ నిర్ధారణ, చికిత్స వ్యూహాలను ఏఐ ఆధారిత ఆవిష్కరణలు రూపొందిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే, వ్యాధులను ముందుగానే గుర్తించడం, వ్యక్తిగత ఆరోగ్య సమస్యలకు సరైన పరిష్కారాలను చూపడంలో అవి కీలకంగా మారాయని చెప్పారు. బయో ఇన్ఫర్మాటిక్స్ ఆధారిత హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌లో భారతదేశం గ్లోబల్ లీడర్‌గా నిలవాలంటే.. కోడింగ్, ఏఐ, డేటా సైన్స్‌లో నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని విద్యార్థులకు, పరిశోధకులకు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కచ్చితమైన ఔషధం, ఔషధ ఆవిష్కరణ, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఆధారిత ఆవిష్కరణలను మరింత మెరుగుపరచాలని సూచించారు. మల్టీ ఓమిక్స్ డేటా, డీప్ లెర్నింగ్, అధునాతన ఇమేజింగ్ టెక్నిక్‌లను ఏకీకృతం చేయడం ద్వారా, కార్యోన్ బయో సంస్థ బయో మార్కర్ డిస్కవరీలో ముందంజలో ఉందని, ఇది కాలేయ వ్యాధి నిర్వహణకు మార్గం సుగమం చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటేషనల్ అండ్ సిస్టమ్స్ బయాలజీ, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ తదితర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



డాక్టర్ తిరునగరి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న హెచ్‌సీయూ అధికారులు

ప్రాథమిక చికిత్సతో గుండెపోటు ముప్పు దూరం

హైదర్‌నగర్, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం గుండెపోటు ప్రాథమిక చికిత్స అవగాహన సదస్సు నిర్వహించారు. వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి కమలమ్మ సీనియర్ సిటిజన్స్ భవనంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యలమంచిలి అపర్ణ గుండెపోటుపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. గుండెపోటు రాగానే ఏమి చేయాలో తెలియక చాలామంది హడావిడి పడిపోతారని ప్రాథమిక చికిత్స చేస్తే పెనుముప్పుతొలగినట్టేనని వివరించారు. అనంతరం ఆస్పత్రికి తీసుకెళితే ప్రాణహాని నుంచి కాపాడుకోవచ్చని వివరించారు. బొమ్మలతో వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌చేశారు. ప్రాథమిక చికిత్సపై సూచనలు, సలహాలు అందించారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అపర్ణ

పటిష్ట భద్రతకు ప్రైవేట్ సంస్థలు సహకరించాలి

మాదాపూర్ డీసీపీ జి.వినీత్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టేందుకు ప్రైవేట్ సంస్థలు తమతో కలిసి పని చేయాలని మాదాపూర్ డీసీపీ జి.వినీత్ అన్నారు. గురవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యాపార సంస్థలైన పబ్స్, బార్స్, రెస్టారెంట్లు, హోటల్స్, లాడ్జీల నిర్వాహకులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రజల భద్రతా నేపథ్యంలో వ్యాపార సంస్థలు భద్రతా చర్యలకు పెద్దపీట వేయాలని, ఈవిషయంలో సైబరాబాద్ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు ఎంతో కీలకమని, చట్టపరంగా నిబంధనలను పాటిస్తూ ఆయా ప్రైవేట్ సంస్థల వద్ద భద్రత సమర్థవంతంగా ఉండేలా చూడాలని ప్రైవేట్ సంస్థల నిర్వాహకులకు సూచించారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు గుర్తింపు పొందినవై ఉండాలని, వారికి సంబంధించిన అనుమతి వివరాలను తెలుసుకొన్న తర్వాతే సెక్యూరిటీ గార్డులను విధుల్లో పెట్టుకోవాలన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ తరఫున ఉండే భద్రతా సిబ్బంది ధరించే దుస్తులు నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకోవాలన్నారు. ఫొటోతో కూడిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని వివిధ ప్రాంతాల్లో ఉండే సెక్యూరిటీ సిబ్బందితో తరచూ తనిఖీలు చేస్తూ భద్రత విషయంపై కచ్చితంగా వ్యవహరించేలా వారికి శిక్షణనివ్వాలని డీసీపీ వివరించారు. ప్రైవేట్ వ్యాపార సంస్థలను ప్రభుత్వం అనుమతించిన సమయాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. అక్కడికి వస్తున్న వారికి భద్రత కల్పించడంతో పాటు అనుమానస్పదంగా ఏది కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు, ఈవెంట్ మేనేజర్లు శాంతిభద్రతల కోసం పనిచేస్తున్న పోలీసులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ జయరాం, ఏసీపీ సీహెచ్. శ్రీకాంత్, మాదాపూర్ జోన్ శాంతి భద్రత విభాగం ఇన్‌స్పెక్టర్లు, వివిధ వ్యాపార సంస్థల నిర్వాహకులు, సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు, ఈవెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.



భద్రతా చర్యలపై ప్రైవేట్ వ్యాపార సంస్థల నిర్వాహకులతో సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ జోన్ డీసీపీ వినీత్

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి : ఆరెకపూడి

హైదర్‌నగర్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, చందానగర్ సర్కిల్‌లోని డివిజన్లలో నెలకొన్న సమస్యలు, పరిష్కారాలపై అధికారులతో చర్చించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా చూడాలని, పనులు జరిగే సమయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాని తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ కెవిఎస్ రాజు, డీఈలు దుర్గాప్రసాద్, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్, సంతోష్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



ఆయా విభాగాల అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ కానీకి చెందిన షేక్ సమీరాబేగం అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందడంతో ఆమెకు మంజూరైన సీఎం సహాయనిధి రూ.2.50 లక్షల మంజూరి పత్రాలను ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

- హైదర్‌నగర్ డివిజన్ రాంనరేష్‌నగర్ కాలనీలో సమస్యలపై కాలనీ వాసులు పీఏసీచైర్మన్, ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఆయన త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

సైదాబాద్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై ఓ యువకుడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ దిల్షాద్(21) సోదరుడితో కలిసి చంపాపేట రెడ్డికాలనీలో నివాసముంటున్నారు. దిల్షాద్ హస్తినాపురంలోని వాణి బోటిక్‌లో, అన్న మహ్మద్ సాదబ్ సైదాబాద్ సరస్వతీనగర్‌లో టైలరింగ్ చేసేవారు. దిల్షాద్ కొంతకాలంగా గ్రామానికి చెందిన ఓ యువతిపై ప్రేమలో పడ్డాడు. ఈ మధ్య ఫోన్‌లో ఇద్దరు గొడవ పడుతుండటం, ఏడ్వడం గమనించిన అన్న అతడిని సముదాయించాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి దిల్షాద్ ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

రూ.5లక్షల విలువ గల కొకైన్ స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇజ్జత్‌నగర్ అలేఖ్య హోమ్స్‌లో నివాసముంటున్న చంద్రపు ప్రసన్నకుమార్ రెడ్డి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. బెంగళూరులోని హెబ్బలకు చెందిన కెవిన్ అనే డ్రగ్స్ వ్యాపారి గురువారం ప్రసన్నకుమార్‌రెడ్డికి డ్రగ్స్‌ను విక్రయించేందుకు హైటెక్స్ మెటల్ చార్మినార్ వద్దకు వచ్చాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ, సివిల్స్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి డ్రగ్స్ వ్యాపారి కెవిన్‌ను అరెస్ట్ చేశారు. ప్రసన్నకుమార్‌రెడ్డి వద్ద రూ.5లక్షల విలువైన 23 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకోగా.. మరో ఇద్దరు నిందితులు పాల్వంచకు చెందిన జూపల్లి విశ్వామిత్ర, మణికొండకు చెందిన శ్రీనివాససాయి దీపక్, సికింద్రాబాద్ చెందిన వరుణ్ గౌడ్‌లు పరారీలో ఉన్నారు. అదేవిధంగా మాదాపూర్ చందానాయక్ తండాలోని పీజీ హస్టల్‌లో నివాసముంటున్న గుత్తా తేజ కృష్ణ ఆర్కిటెక్ట్‌గా చేస్తున్నాడు. బెంగళూరుకు చెందిన సంధ్యా అనే యువతి వద్ద మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు గుత్తా తేజ కృష్ణని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సంధ్య పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చందానగర్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే ప్లాట్‌ఫాం నెంబర్ 6 పక్కన గల ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని గమనించిన స్థానికులు చందానగర్ పోలీసులకు తెలిపారు. వారు వెళ్లి చూడగా మృతుడికి సుమారు 60 ఏళ్ల వయస్సు ఉంటుందని, భిక్షాటన చేసుకుంటూ ఫుట్‌పాత్‌పై ఉంటున్నట్లుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహన్ని గాంధీ అస్పత్రికి తరలించారు. మృతుడి ఆచూకీకోసం 9490617118, 8712663182లలో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

చెత్తకు నిప్పు.. కరెంటు స్తంభానికి అంటుకున్న మంటలు

హైదరనగర్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లోని హనుమాన్ టెంపుల్ వద్ద సాయికల్యాణ మండపం వెనుక విద్యుత్ స్తంభానికి మంట లు అంటుకుని కరెంటు వైర్లు కాలి పోయాయి. స్తంభానికి సమీపంలో స్థానికులు చెత్తను తగలబెట్టడంతో మంటలు అంటుకున్న ట్లు సమాచారం. విద్యుత్ వైర్లు, స్తంభానికి ఉన్న ఇంటర్నెట్ కేబుల్స్ కాలిపోయాయి. దీంతో స్తంభం వద్ద పెద్దశబ్దం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సబ్ స్టేషన్ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మంటలను అదుపు చేసిన తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.



స్తంభానికి అంటుకున్న మంటలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): జయభేరి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10నుంచి ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-4, ఓల్డ్ గచ్చిబౌలి వీధి నెంబర్ 3, యూనివర్సిల్ రిలెక్టర్స్, మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు అంబికా సూపర్‌మార్కెట్, పెద్దమ్మటెంపుల్, బీఎస్ చౌరస్తా, వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంతాల్లో ఉండదన్నారు.

భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో

హైదర్‌నగర్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు భాగ్యనగర్, కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్, కళామందిర్ రోడ్డులో విద్యుత్ ఉండదు. ఉదయం 10నుంచి 2గంటల వరకు ఎల్లమ్మబండ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఎల్లమ్మబండ, మహంకాళినగర్, చంద్రమ్మకాలనీ, శివాజీనగర్, ఇంద్రాహిల్స్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.